# ప్రమోటర్ మోటిఫ్ ఎనాలిసిస్ అఫ్ జిఎన్ఆర్హెచ్ 1 ఇన్ బోనీ ఫిషెస్" అనే అంశంపై రాసిన పరిశోధనా గ్రంథం

● పరిశోధన గ్రంథాన్ని హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి సమర్పించిన దూస్కల్ గ్రామస్థుడు సంగెం ప్రభాకర్



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 03:** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని దూసకల్ గ్రామానికి చెందిన సంగేమ్ బుచ్చయ్య కుమారుడు సంగేమ్ ప్రభాకర్ సెంట్రల్ యూనివర్సిటీ అఫ్ హైద్రాబాద్‌లో Ph. D. పరిశోధనలో భాగంగా "ప్రమోటర్ మోటిఫ్ ఎనాలిసిస్ అఫ్ జి ఎన్ ఆర్ హెచ్ 1 ఇన్ బోనీ ఫిషెస్" అనే అంశం పై రాసిన పరిశోధనా గ్రంధాన్ని హైద్రాబాద్ విశ్వవిద్యాలయానికి సమర్పించడం జరిగింది. ఈ పరిశోధన విజ్ఞాన శాస్త్ర రంగానికి ఎంతో ఉపయోగపడుతుందని యూనివర్సిటీ అధ్యాపక బృందం అభినందించారు. ఒక నిరుపేద కుటుంబం నుండి వచ్చి ఒక ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హైద్రాబాద్ కేంద్రియ విశ్వ విద్యాలయంలో తన పరిశోధన గ్రంధాన్ని సమర్పించడం తన తల్లిదండ్రులకు, గ్రామానికి ఎంతో గర్వకారణం. ఈ సందర్భంగా షాద్ నగర్ నియోజక వర్గం శాసన సభ్యులు వీర్లపల్లి పల్లి శంకర్, షాద్ నగర్ మాజీ శాసనసభ్యులు చౌలపల్లి ప్రతాపరెడ్డి, గ్రామస్తులు మరియు శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

# ఆడపిల్లను ఆడపిల్లగా కాదు ఆడ పులిగా పెంచండి

● మార్షల్ ఆర్ట్స్‌తోనే ఆడపిల్లలకు భద్రత ● ఆడపిల్లలు దృడంగా ఉండాలంటే కుంగ్ ఫు, కరాటే అవసరం ● ప్రభుత్వ పాఠశాలలలో కూడా విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలి ● ఆడపిల్లల భద్రత మనందరి బాధ్యత





**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 03:** ఆడపిల్లలను ఆడపిల్లలుగా కాదు ఆడ పులులుగా పెంచాలని, ఆడపిల్లలు ధైర్యంగా సమాజంలో పెరగాలంటే మార్షల్ ఆర్ట్స్ కచ్చితంగా అవసరం, ప్రతి ఆడపిల్ల మార్షల్ ఆర్ట్స్ లో ప్రావీణ్యం సంపాదించాలి. ప్రస్తుత సమాజం లో ఆడపిల్లలు ఆయా రంగాల్లో ఉన్నతంగా రాణిస్తూ దేశాన్ని ఏలే స్థాయికి చేరుకుంటున్నారు. కానీ నేటికీ ఎందరో ఆడపిల్లలు తమను తాము రక్షించుకోలేని పరిస్థితుల్లో అఘాయిత్యాలకు గురవుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమ్మాయిల భద్రత గురించి ఆలోచిస్తే చాలామంది అమ్మాయిల తల్లితండ్రులలో ఒకరకమైన భయం, ఆందోళన కలిగిస్తున్నాయి. కానీ అమ్మాయిల భద్రత, సంక్షేమం కోసం ప్రతి తల్లితండ్రులు భాధ్యత తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు. దీనికి చెక్ పెట్టాలంటే ఒకే ఒక్క మార్గం మార్షల్ ఆర్ట్స్, కుంగ్ ఫు, కరాటే వంటి యుద్ధవిద్యలు నేర్చుకొని తమను తాము సెల్ఫ్ డిఫెన్స్ ద్వారా రక్షించుకోవడం. విపత్కర పరిస్థితుల్లో ధైర్యం గా వ్యవహరించి రక్షించుకోవడానికి ఈ విద్యలు కీలకంగా ఉపయోగ పడుతాయి. ఈ కుంగ్ ఫు, కరాటే శిక్షణ తీసుకోవడం ద్వారా ఆడపిల్లలు దృడంగా మానసికంగా బలపడతారు. దీని ద్వారా ఆడపిల్లలు మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసానికి సమాజం లో వారి స్థాయిని పెంపొందించుకోవడానికి దోహదపడుతాయి. కుంగ్ ఫు శిక్షణ ద్వారా ఆడపిల్లలకు క్రమశిక్షణ, మానసిక ప్రశాంతత , ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. ప్రతి తల్లితండ్రులు సిగ్గు, బిడియం విడిచి ఆడపిల్లలకు కుంగ్ ఫు, కరాటే, మార్షల్ ఆర్ట్స్ వంటివి నేర్పించి వారిని శక్తివంతులుగా తయారు చేయాలి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడ ప్రభుత్వ పాఠశాలలో కుంగ్ ఫు, కరాటే వంటి శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి ఆడపిల్లలకు భరోసా ఇచ్చి వారిని ప్రోత్సహించాలి. ప్రతి తల్లితండ్రులు ధైర్యంగా గుండె పై చేయి వేసుకొని చెప్పాలి... ఆడపిల్ల కాదు ఆడ పులి.ం

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మూసిన శ్రీనివాస్- అరుణ దంపతుల కుమారుడు అఖిల్-హైమావతి లా వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్,నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి, చల్లా పాపిరెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి,బండి భాస్కర్ రెడ్డి , నూతన వధూవరులను ఆశీర్వదించారు



# చదువుకు కులం లేదు పట్టుదల ఉంటే చాలు

● అందే బాబయ్య... బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
● విద్యతోనే సమాజంలో గౌరవం...ఉన్నత స్థానం
● ఎంకనోళ్ల వెంకటేష్ బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**తొలి అక్షరం/ఫరూక్ నగర్,ఆగస్టు 03:** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం దుసకల్ గ్రామానికి చెందిన సంగెం ప్రభాకర్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పీహెచ్డీ పరిశోధనలో బాగంగా చాపలపైన పరిశోధన చేసి, చేపలతో మనుషుల జీన్స్ బుక్ ప్రింట్ చేసి యూనివర్సిటీకి అందించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆమోదించడం చాలా సంతోషకరం అని త్వరలో డాక్టరేట్ తీసుకుంటున్నారని బీజేపీ నాయకులు అందే బాబయ్య ప్రశంసించారు. అలాగే వారిని శాలువాతో అందే బాబయ్య, ఎంకనోళ్ల వెంకటేష్ సన్మానించారు.అందే బాబయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని దూసకల్ గ్రామానికి చెందిన సంగేమ్ బుచ్చయ్య కుమారుడు సంగేమ్ ప్రభాకర్ సెంట్రల్ యూనివర్సిటీ అఫ్ హైద్రాబాద్ లో పీహెచ్డీ పరిశోధనలో భాగంగా "ప్రమోటర్ మోటిఫ్ ఎనాలిసిస్ అఫ్ జి ఎన్ ఆర్ హెచ్ 1 ఇన్ బోనీ ఫిషెస్" అనే అంశం పై రాసిన పరిశోధనా గ్రంధాన్ని హైద్రాబాద్ విశ్వవిద్యాలయానికి సమర్పించడం జరిగింది. ఈ పరిశోధన విజ్ఞాన శాస్త్ర రంగానికి ఎంతో ఉపయోగపడుతుందని యూనివర్సిటీ అధ్యాపక బృందం అభినందించారు. ఒక నిరుపేద కుటుంబం నుండి వచ్చి ఒక ప్రపంచ ప్రాఖ్యాతి గాంచిన హైద్రాబాద్ కేంద్రియ విశ్వ విద్యాలయంలో తన పరిశోధన గ్రంధాన్ని సమర్పించడం తన తల్లిదండ్రులకు, గ్రామానికి ఎంతో గర్వకారణం,అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చ మండల అద్యక్షులు సంగెం శ్రీకాంత్,శ్రీను. మహేష్. యాదయ్య రామ్ ప్రసాద్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల కొమరమ్మ వర్ధంతికి హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఇండ్ల రవి, తల్లి ఇండ్ల కొమురమ్మ వారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాటి శ్రీనివాస్, కోశాధికారి కెవి సుబ్బారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి,చల్లా పాపిరెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, రావుల మధుకర్ రెడ్డి, మెరుగు విజయ్,బండి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన ఉప్పల లక్ష్మణ్ వారి ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమానికి హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏ జి పి అడ్వకేట్ బండి శివకుమార్,రామాలయ కమిటీ చైర్మన్ కోమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి, చల్లా పాపిరెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ రావుల తిరుపతిరెడ్డి,నాగారం గ్రామ కాంగ్రెస్ నాయకులు సమ్మెట సాంబయ్య, శ్రీనివాస్,దాసరి లక్ష్మి నారాయణ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్‌ను కలిసిన మండల యూత్ ఉపాధ్యక్షుడు ఓరిగంటి శ్రీకాంత్



**తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 03:** ప్రజాసేవకు అంకితమైన,జాతి సమైక్యతకు అద్దంపట్టే భావోద్వేగాన్ని పురస్కరించుకున్న ఫ్రెండ్షిప్ డే సందర్భంగా, నరసింహులపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రజక ఓరిగంటి శ్రీకాంత్ గారు, ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ – "స్నేహం అనేది నిస్వార్థత, నిబద్ధత,నమ్మకానికి నిదర్శనం. యువత స్నేహబంధాలను ఆధారంగా చేసుకుని సమాజోద్ధరణ వైపుగా అడుగులు వేయాలి," అని ఆకాంక్షించారు. ఓరిగంటి శ్రీకాంత్ మాట్లాడుతూ, "అన్ని వర్గాల హక్కులను సమంగా కాపాడుతూ, జై బాపూ – జై భీమ్ – జై జగత్ నినాదాలను ప్రజల్లోకి తీసుకెళుతున్న డాక్టర్ రామచంద్రనాయక్ యువతకు ఆదర్శప్రాయులు," అని ప్రశంసించారు.

# మృదుస్వభావి, స్నేహశీలి, ఆపన్న హస్తుడు

**- మహబూబ్ నాయక్ తండా గ్రామ కారోబార్ భూక్య నరేష్ నాయక్**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 3:** వరంగల్ జిల్లాలోని నెక్కొండ మండలో మహబూబ్ నాయక్ తండ గ్రామపంచాయతీ కారోబార్ భూక్యా నరేష్ నాయక్ కు నెక్కొండ మండలం తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గౌడ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, అదేవిధంగా మహబూబ్ నాయక్ తండా గ్రామ పంచాయతీలో పని చేయడం జరుగుతుంది. కావున మహబూబ్ నాయక్ తండా గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మాలోత్ హరిలాల్ నాయక్, పిట్టకాల బొడ్డు తండా ఉపసర్పంచ్ భూక్యా వీరన్న నాయక్ , వరంగల్ జిల్లా లంబాడి ఐక్యవేదిక (లైవ్ )జిల్లా అధ్యక్షులు మాలోతు దేవేందర్ నాయక్ జాదవ్, భూక్య సురేష్ నాయక్, మలోతు రమేష్ నాయక్, భుక్య సుమన్, శేఖర్, రవి, లు భుక్య నరేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# డాక్టర్ నకిరే కంటి అశోక్‌నీ పరామర్శించిన జాయిన్ గొస్పెల్ చర్చ్ అధ్యక్షులు జే ఎస్ మార్టిన్





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 3:** వెల్లంకి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ప్రజా అక్షరం పత్రిక రచయిత డాక్టర్ నకిరే కంటి అశోక్ తండ్రి నకిరేకంటి మల్లయ్య ఆదివారం రోజు ఉదయం 8:30 గంటలకు మృతి చెందినవిషయం తెలుసుకున్న జాయిన్ గోస్పెల్ చర్చ్ పాస్టర్ ప్రకాష్ గుప్తా ప్రెసిడెంట్ జె ఎస్ మార్టిన్ పెద్దలు బి ప్రభు వర్మ కుమార్ కేజే అబ్రహం డాక్టర్ అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపినారు

# ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తొలి అక్షరం/మానకొండూర్,ఆగస్టు03:** ఈ శ్రావణ మాసంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పనులు వేగవంతం చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం 7వ డివిజన్ పరిధిలోని అల్గునూరు గ్రామంలో పలువురు లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల భూమిపూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఇళ్లు మంజూరు చేయక నిరుపేదల్లో నిరాశ మిగిల్చిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిరుపేదలకు ఇందిమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ వారి సొంతింటి కలను సాకారం చేస్తున్నదని చెప్పారు. గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలన్నదే ఇందిరమ్మ ఇంటి పథకం ఉద్దేశమని, దానికి అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, 8వ డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, పార్టీ నాయకులు కాల్వ మల్లేశ్, కంది అశోక్ రెడ్డి, జాప ప్రశాంత్ రెడ్డి, చిందం కిష్టయ్య, అయితం మహేష్, పురంశెట్టి అనోహర్ పాల్గొన్నారు.



